జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
మంగళవారం 17-6-2025



కరీంనగర్ : 'బెస్ట్ అవైలబుల్ స్కూల్' పథకం అమలుపై ఈ సంవత్సరం అనుమానాలు తలెత్తుతున్నాయి. ఈ పథకంలో రాష్ట్ర ప్రభుత్వం భాగంగా ఎస్సీ, ఎస్టీ విద్యార్థులను ప్రైవేట్ పాఠశాలల్లో చేర్పించి మెరుగైన విద్యనందించేది. ఈనెల 16తో విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవడానికి గడువు ముగిసింది. వారం రోజుల్లోగా విద్యార్థులకు ప్రవేశాలు ఖరారు చేయాలి. ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు బకాయిల కోసం ఆందోళన చేపడుతున్నాయి. ఈ నెల 20 వరకు బకాయిలు చెల్లించకపోతే అడ్మిషన్లు తీసుకోబోమని యాజమాన్యాల సంఘం రాష్ట్ర ప్రభుత్వానికి స్పష్టం చేసింది. రాష్ట్రవ్యాప్తంగా బెస్ట్ అవైలబుల్ స్కూళ్ల పథకం కింద 25 వేల మంది ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలల్లో చదువుకుంటున్నారు. రాష్ట్రంలోని 33 జిల్లాల్లో 237 స్కూళ్లను బెస్ట్ అవైలబుల్ స్కూళ్లుగా గుర్తించిన ప్రభుత్వం వాటిల్లో ఎస్సీ, ఎస్టీ విద్యార్థులను చేర్చి విద్యను అందిస్తున్నది. జిల్లాలోని కరీంనగర్, హుజూరాబాద్, జమ్మికుంట, గంగాధర మండల కేంద్రాల్లో 15 పాఠశాలలు ఈ పథకాన్ని అమలు చేసున్నాయి. ఈ పాఠశాలల్లో 1200 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. ఈ పాఠశాలలకు 10 కోట్ల రూపాయల బకాయిలు పేరుకుపోయాయి. రాష్ట్రవ్యాప్తంగా రెండు సంవత్సరాలుగా 200 కోట్ల రూపాయల బకాయిలు పేరుకుపోయాయి. ఆ నిధులను ప్రభుత్వం విడుదల చేయడం లేదని బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ అంటున్నది. ఈ బకాయిలను ఈ నెల 20 వరకు విడుదల చేయాలని, లేకపోతే తాము పాఠశాలలకు తాళం వేయడం మినహా గత్యంతరం లేదని ఆ సంఘం ప్రభుత్వానికి విన్నవించింది. తాము పాఠశాలలు మూసివేస్తే ప్రస్తుతం చదువుతున్న 25 వేల మంది విద్యార్థులు ఇబ్బంది పడతారని ఆ సంఘం ప్రభుత్వానికి విన్నవించింది. ప్రభుత్వం రాష్ట్రంలో ఈ పథకాన్ని సదుద్దేశంతో ప్రవేశపెట్టినప్పుడు కార్పొరేట్ పాఠశాలలేవి ముందుకు వచ్చి ప్రభుత్వానికి సహకరించకున్నా బడ్జెట్ పాఠశాలలుగా ఉన్న తాము అందుకు సిద్ధపడి అడ్మిషన్లు ఇచ్చామని తెలిపాయి.

- జిల్లాలో 15 పాఠశాలలకు రూ. 10 కోట్ల బకాయిలు
- రెండేళ్లుగా డబ్బు విడుదల చేయడం లేదంటున్న యాజమాన్యాలు
- 20 వరకు చెల్లించాలని వినతి
- లేకపోతే పాఠశాలలు మూసివేయాల్సి వస్తుందని ఆవేదన



# 'బెస్ట్ అవైలబుల్' ప్రవేశాలు ఉండేనా?

## అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
డిసెంబర్ నాటికి 5 తహసిల్దార్ కార్యాలయ భవన నిర్మాణ పనులు పూర్తి చేయాలి
పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ పై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి), జూన్-16:- పంచాయతీరాజ్ శాఖ పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.సోమవారం పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ పై సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీక్ష నిర్వహించారు.

మిగతా 5లో...

### వ్యాపార విస్తరణ ప్రాజెక్టుల్లో

## మరింత వేగం పెంచాలి

జాప్యం చేస్తే ఉపేక్షించేది లేదు
సింగరేణి చైర్మన్ అండ్, మేనేజింగ్ డైరెక్టర్ బలరాం




గోదావరిఖని , జూన్ 16 (ప్రజా జ్యోతి)
వ్యాపార విస్తరణ ప్రాజెక్టుల్లో మరింత వేగం పెంచాలని సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాం ఆదేశించారు.సోలార్,పవన,జియో థర్మల్ విద్యుత్తు,బొగ్గు నుంచి కెమికల్స్ పై ప్రత్యేక సమీక్షపనులు మందకొడిగా సాగితే ఉపేక్షించేది లేదని అన్ని విభాగాల అధిపతులను హెచ్చరించారు.28 రకాల విస్తరణ ప్రతిపాదనలపై సుదీర్ఘంగా సమీక్షించారు.

మిగతా 6లో...

# ప్రజావాణి దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్




**జగిత్యాల టౌన్,జూన్ 15, ( ప్రజాజ్యోతి)**
ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి క్షేత్ర స్థాయిలో పరిశీలించి వెంటవెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి పిర్యాదులు, వినతులను జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ స్వయంగా స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్. మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 59 పిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి ఎస్ లత, జగిత్యాల ఆర్డీవో మధుసూదన్ కోరుట్ల ఆర్డీఓ జివాకర్ రెడ్డి మెట్పల్లి ఆర్డీవో శ్రీనివాస్ వివిధ జిల్లా అధికారులు,తహసీల్దర్లు,కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్సు ప్రారంభం

**కొడిమ్యాల,జూన్ 16,(ప్రజాజ్యోతి):**
వేములవాడ నుండి కొడిమ్యాల అంగడి బజార్ వరకు కొత్తగా ఏర్పాటు చేసిన ఆర్టీసీ బస్సును వేములవాడ డిపో మేనేజర్ శ్రీనివాస్,కొడిమ్యాల మాజీ సర్పంచ్ ఏలేటి మమత నర్సింహారెడ్డి సోమవారం కొబ్బరికాయ కొట్టి ప్రారంభించడం జరిగింది.కొంతకాలంగా ఈమార్గంలో బస్సు సదుపాయం లేక ప్రయాణికులు,విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోగా ప్రయాణీకులు,విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను డిపో మేనేజర్ శ్రీనివాస్ దృష్టికి ఏలేటి మమత నర్సింహారెడ్డి తీసుకెళ్లగా స్పందించి బస్సు సౌకర్యం ఏర్పాటు చేశారు. ప్రతి రోజు ఉదయం వేములవాడ నుండి నల్గొండ,రామకిష్టాపూర్ మీదుగా మోడల్ స్కూల్ నుండి కొడిమ్యాల అంగడి బజార్



వద్దకు ఉదయం 9:30 వరకు చేరుకుంటుందని,తిరుగు ప్రయాణం సాయంత్రం 4:30కు ఉంటుందని ప్రయాణికులు ఈ బస్సును సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో అక్కెనపెల్లి నరేష్,మార్గం చిరంజీవి,అంకం శ్రీను,తిరుపతి,కొత్తూరి మహేష్,కంచర్ల అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# లిఫ్ట్ ఇరిగేషన్ కోసం పరిశీలన

## మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్



**కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి జూన్ 16**
కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని మంగపేట్ వాగు శివారులో లిఫ్ట్ ఇరిగేషన్ కోసం మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ తో పాటు అధికారులు ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు ఆదేశాలతో సోమవారం రోజున పరిశీలించారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచి కలిముద్దీన్ అధికారులు గ్రామస్తులు పాల్గొన్నారు

### జమ్మికుంట పట్టణ సీఐ రామకృష్ణకు ఘనసన్మానం

### మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్

**కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి జూన్ 16**
జమ్మికుంట పట్టణానికి నూతనంగా సిఐ గా బాధ్యతలు తీసుకున్న రామ కృష్ణను కాల్వ శ్రీరాంపూర్ మాజీ ఎంపీపీ గోపగాని సారయ్య గౌడ్ సోమవారం రోజున మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో ఘనంగా సత్కరించారు ఈయన వెంట పెగడపల్లి మాజీ సర్పంచ్ అరెల్లి సుజాత రమేష్ తదితరులు ఉన్నారు

# తెరుచుకోని అంగన్వాడీ

**ప్రీ స్కూల్ కు దూరమవుతున్న చిన్నారులు**
**పట్టించుకోని అధికారులు**




**కోనరావుపేట:జూన్.16(ప్రజా జ్యోతి)**
అంగన్వాడీ టీచర్ ఆయా లేకపోవడంతో అంగన్వాడీ కేంద్రం వెలవెలబోతోంది.దీంతో చిన్నారులు ప్రీ స్కూలుకు దూరమవుతు న్నారు. మండలం లోని కొలనూరు అంగన్వాడి కేంద్రం 2 లో టీచర్ ఆయాలపై గతంలో కేసు నమోదు కావడంతో ఉన్నతాధికారులు ఉద్యోగం నుంచి తొలగించారు. అప్పటినుండి టీచర్ ఆయా లేక అంగన్వాడి కేంద్రం తెరచుకోవడం లేదు. దీంతో చిన్నారులు అంగన్వాడీ కి దూరమై పోషణహారం అందడం లేదు.జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి ఖాళీగా ఉన్న టీచర్ ,ఆయా లను నియమించి వెంటనే అంగ న్వాడీ కేంద్రాన్ని తెరవాలని పిల్లల తల్లిదండ్రులు గ్రామస్తులు కోరుతున్నారు.

### బెస్ట్ డాక్టర్ అవార్డు అందుకున్న డాక్టర్ దాచేపల్లి సుధీర్ కుమార్

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జూన్ 16(ప్రజాజ్యోతి):** హైదరాబాద్ లో ఆదివారం జరిగిన సుమన్ టీవీ డాక్టర్ అవార్డ్స్ కార్యక్రమంలో బెస్ట్ డాక్టర్ అవార్డును జిల్లా కేంద్రంలోని మన అమ్మ హాస్పిటల్ ఎండీ,ప్రముఖ ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ సుధీర్ కుమార్ అందుకున్నారు.

### మంత్రులను మర్యాదపూర్వకంగా కలిసిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వడి కృష్ణారావు



**కోరుట్ల జూన్ 16 ప్రజాజ్యోతి ప్రతినిధి**
తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గంలో నూతనంగా మంత్రులుగా నియమింపబడ్డ మంత్రులు గడ్డం వివేక్ వెంకటస్వామి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, వాకిటి శ్రీహరి, లను రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులుజువ్వాడి కృష్ణారావు ఈరోజు రాష్ట్ర రాజధాని హైదరాబాదులో ని సచివాలయం మంత్రుల నివాస గృహ సముదాయంలో కలిసి అభినందించారు ఈ సందర్భంగా జువ్వాడి కృష్ణారావు మంత్రులు వివేక్ వెంకటస్వామి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ వాకిటి శ్రీహరి లను శాలువాతో సన్మానం చేశారు ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావుతో పాటు కోరుట్ల నియోజకవర్గ యువజన కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు ఏలేటి మహిపాల్ రెడ్డి ఉమ్మడి కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి రాజోజి సదానంద చారి సైదు గంగాధర్ తదితరులు ఉన్నారు

### సెంటర్ మాక్స్ షాపింగ్ మాల్ ను ప్రారంభించిన జువ్వాడి నర్సింగరావు

**కోరుట్ల జూన్ 16 ప్రజాజ్యోతి ప్రతినిధి**



మల్లాపూర్ మండలం మొగిలిపేట గ్రామానికి చెందిన మహమ్మద్ షేక్ కోరుట్ల పట్టణ ఇందిరా రోడ్డులో సెంటర్ మాక్స్ షాపింగ్ మాల్ అండ్ సర్వ శ్రీ హెర్బల్ షాప్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు రిబ్బన్ కట్ చేసి సెంటర్ మ్యాక్స్ షాపింగ్ మాల్ లో ప్రారంభించారు. ఈ సందర్భంగా సెంటర్ మ్యాక్స్ షాపింగ్ నిర్వాహకులు కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు ను శాలువాతో సత్కరించారు ఈ కార్యక్రమంలో జువ్వాడి నర్సింగరావు తోపాటు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు సెంటర్ మ్యాక్స్ షాపింగ్ మాల్ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

### జగిత్యాల నుండి యాదాద్రి కి జూన్ 27 నుండి ప్రత్యేక బస్సు ప్రారంభం

**జగిత్యాల్ టౌన్,జూన్ 15, (ప్రజాజ్యోతి)**



జగిత్యాల డిపో నుండి సూపర్ లగ్జరీ బస్సు 2025 జూన్ 27 శుక్రవారం రోజున జగిత్యాల నుండి వేములవాడ, కొమురవెల్లి యాదాద్రి స్వర్ణ గిరి, దేవస్థానములు దైవ దర్శనం కోసం తిరిగి అదే రోజు రాత్రి వరకు జగిత్యాలకు చేరుకొనును అని తెలిపారు ఈ బస్సు ఉదయం 4%-%30 గంటలకు జగిత్యాల నుండి బయలుదేరును అని తెలిపారు ఈ బస్ లో ప్రయనివడం కోసం ఒక్కొక్క ప్రయాణికుడికి ? 880 రూపాయలు అని తెలిపారు భక్తులు 30 మంది బృందంగా వచ్చినచో వారికి బస్సు కేటాయించబడును . మరియు ప్రయాణికులందరికీ జగిత్యాల డిపో నుండి వారు కోరుకున్న రూట్లో సూపర్ లగ్జరీ మరియు ఏసీ బస్సులను అద్దె ప్రాతిపదికన ఇవ్వబడును ఇట్టి అవకాశం జిల్లాలోని ప్రయాణికులు భక్తులంతా వినియోగించుకోగలరని తెలిపారు జగిత్యాల డిపో మేనేజర్ ని సంప్రదించవలసింది గా తెలిపారు అవసరం అయినవారు ఈ ఫోన్ నెంబర్లను సంప్రదించాలని తెలిపారు 9014958854. 7382848338

# పంట మార్పిడి ద్వారా రైతులు అధిక లాభాలను సంపాదించాలి

- సీఎం రేవంత్ రెడ్డి - సంవత్సరన్నర కాలంలో రైతులు సంక్షేమానికి 70 వేల కోట్ల వ్యయం
- 9 రోజుల వ్యవధిలో రైతుల ఖాతాలో రైతు భరోసా డబ్బులు జమ
- రైతులకు వ్యవసాయ పనిముట్లు అందించేందుకు ప్రణాళిక బద్ధంగా చర్యలు
- రైతుల ద్వారా సోలార్ విద్యుత్ ఉత్పత్తి కు ప్రణాళికలు
- రైతులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖాముఖి



కరీంనగర్ బ్యూరో, జూన్ 16, (ప్రజాజ్యోతి)

పంట మార్పిడి విధానం ద్వారా రైతులు అధిక లాభాలను సంపాదించాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.సోమవారం రైతులతో సీఎం రేవంత్ ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు.ఆచార్య జయ శంకర్ వ్యవసాయ విశ్వ విద్యాలయం నుంచి సీఎం రేవంత్ రెడ్డి 1034 రైతు వేదికలో నూతనంగా రైతు నేస్తం కార్యక్రమాన్ని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు, ఇతర మంత్రులు, సీఎస్ కె. రామ కృష్ణా రావు లతో కలిసి ప్రారంభించారు.సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ రైతుల ఆశీర్వాదం లేకపోతే ప్రజా ప్రతినిధిగా రాణించ లేమని , గ్రామ వార్డు సభ్యుల నుంచి ముఖ్యమంత్రి వరకు ప్రతి ఒక్కరికి రైతు చల్లని చూపులు అవసరమని అన్నారు. గత పాలకులు 4 విడతల్లో లక్ష రూపాయల రుణమాఫీ చేస్తే రైతులకు మిత్తి మాత్రమే జరిగిందని అన్నారు.ఆర్థికంగా రాష్ట్రాన్ని విధ్వంసం చేసి మనకు అప్పగించారని , మనం అధికారంలో వచ్చే సమయానికి రైతుల ధాన్యం కొనలేని పరిస్థితి, విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ చెల్లించని దుస్థితిలో రాష్ట్రం ఉండేదని, గత పాలకులు వరి వేస్తే ఊరి అనే స్థితి తీసుకొని వచ్చారని అన్నారు.నేడు ప్రజా ప్రభుత్వంలో చివరి గింజ వరకు మద్దతు ధర చెల్లించి ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, సన్న రకం ధాన్యానికి క్వింటాల్ కు 500 రూపాయల బోనస్ అందించామని అన్నారు. పేదలకు సన్న బియ్యం రేషన్ ద్వారా పంపిణి చేస్తున్నామని అన్నారు. వరి పండించడంలో పంజాబ్ హర్యానా రాష్ట్రాలను తెలంగాణ దాటిందని అన్నారు.గత పాలకుల హయాంలో పెండింగ్ పెట్టిన బకాయిలను మెల్ల మెల్లగా చెల్లిస్తున్నామని అన్నారు. ఒక్కొక్క వ్యవస్థను ప్రభుత్వం బాగు చేస్తుందని అన్నారు. 9 రోజులలో రైతులకు 9 వేల కోట్ల ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందని, 70 లక్షల 11 వేల రైతులకు డబ్బులు బదిలీ చేస్తామని అన్నారు.రైతుల చేతిలో డబ్బులు ఉంటే పెట్టుబడి కోసం అప్పు చేయాల్సిన దుస్థితి రాదని అన్నారు. రైతు భరోసా, రుణమాఫీ, ధాన్యం కొనుగోలు, ఉచిత విద్యుత్తు, రైతు బీమా, పరిహారం, బోనస్ కలిపి మొత్తం 18 నెలలో లక్షా 1 వేయి 728 కోట్ల రూపాయలు ఖర్చుపెట్టిన రాష్ట్రం తెలంగాణ మాత్రమేనని అన్నారు. గత పాలకులు చేసిన రుణమాఫీ మనం చేసిన రుణమాఫీ పై గ్రామాలలో చర్చ పెట్టాలని అన్నారు. గతంలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభించలేదని , మనం 8 వేల పైగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి 48 గంటల్లో రైతులకు ఖాతాలో పంట డబ్బులు జమ అయ్యేలా చూశామని అన్నారు. దోపిడిదారులకు ధరణి చుట్టం ఐతే, భూ భారతి ద్వారా భూ సమస్యల పరిష్కారం చేస్తున్నామని అన్నారు.ప్రజల చావుల మీద అధికారం రావాలని ప్రతిపక్షాలు కుటిల ఆలోచనలు చేస్తున్నాయని అన్నారు. గతంలో ఎప్పుడైనా సీఎం ఫాం హౌస్ దాటి వచ్చారా అని అన్నారు. రాష్ట్రంలో సామాజిక న్యాయం సాధించామని, గతంలో దళితుల నుంచి ఒక మంత్రి ఉంటే తమ ప్రభుత్వ హయాంలో స్పీకర్ తో కలిసి 5 దళిత సామాజిక వర్గ సభ్యులు ఉన్నత స్థాయిలో ఉన్నారని అన్నారు.ప్రభుత్వం ఏర్పడిన ఒక సంవత్సరంలో 60 వేల ప్రభుత్వ ఉద్యోగాలు అందించామని, గతంలో నోటిఫికేషన్ల కోసం ఉద్యమాలు చేసిన యువత, నేడు ఆలస్యంగా ఇవ్వమని కోరుతూ ధర్నా చేస్తుందని అన్నారు. సివిల్ సర్వీసెస్ చదువుకునే పిల్లలకు 2 లక్షల రూపాయల సహాయం అందించామని అన్నారు.రైతులకు అవసరమైన వ్యవసాయ పనిముట్లు సబ్సిడీతో అందించేందుకు చర్యలు తీసుకోవాలని, లాభసాటి వ్యవసాయం సాధన దిశగా కృషి చేయాలని అన్నారు. రాబోయే 10 సంవత్సరాలలో తెలంగాణ రాష్ట్రం 1 ట్రిలియన్ డాలర్ ఎకానమీగా ఎదగాలని అన్నారు. రైతులకు సాంకేతికత బదిలీ చేయాల్సిన అవసరం ఉందని, ఏఐ ద్వారా ఎక్కడ సమస్య ఉందో తెలిస్తే అక్కడే ఎరువులు చల్లితే మనకు భూ సారం పెరుగుతుందని అన్నారు.రైతులకు ఉచిత విద్యుత్ కోసం ప్రభుత్వం 17 వేల కోట్ల రూపాయల చెల్లించిందని, మనం సోలార్ కు మారితే ఈ డబ్బులు ఆదా చేసుకోవచ్చని, మహిళలకు నెలకు రెండు నుంచి మూడు వేల రూపాయల వరకు అదనంగా ఆదాయం కూడా లభిస్తుందని, రైతుల భూములలో సోలార్ విద్యుత్ ప్లాంట్లు ఏర్పాటు చేసి అంబానీ ఆదానీలతో వారు పోటీపడే విధంగా ప్రణాళికలు చేస్తున్నామని అన్నారు. సోలార్ పంప్ సెట్ వల్ల ప్రయోజనం, లాభసాటి పంటల సాగుపై సీనియర్ రైతులతో రైతు వేదిక లలో నిరంతరం అవగాహన కార్యక్రమాలు జరపాలని అన్నారు. పంట మార్పిడి వ్యవస్థ తప్పనిసరిగా రావాలని, జోన్న రొట్టె తింటే మన ఆరోగ్యం బాగుంటుందని అన్నారు. వ్యవసాయ ఫీలింగ్ యాక్ట్ తీసుకుని వచ్చి పేదలకు గతంలో ఇందిరమ్మ భూములు పంచి పెట్టిందని, ఆదివాసి గిరిజనులకు పోడు పట్టాలు అందించిందని అన్నారు.డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ, రైతు పక్షపాతిగా తమ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. గత పాలకులు సృష్టించిన ఆర్థిక విధ్వంసాన్ని సరిచేస్తూ ఇందిరమ్మ ప్రభుత్వం 21 వేల కోట్ల రుణ మాఫీ, 13 వేల 88 కోట్ల రైతు భరోసా, క్వింటాళ్ల సన్న బియ్యం 500 బోనస్ క్రింద 1199 కోట్ల, రైతు బీమా క్రింద 2182 కోట్ల రూపాయల, 200 కోట్ల పంట నష్ట పరిహారం, 16, 691 కోట్లతో ఉచిత విద్యుత్ సరఫరా, 11 వేల కోట్లతో సాగు నీటి ప్రాజెక్టుల నిర్మాణం మొత్తం 70 వేల కోట్ల ఖర్చు చేశామని అన్నారు.రాష్ట్రంలో వ్యవసాయ యోగ్యమైన కోటి 49 లక్షల 39 వేల 112 ఎకరాలకు పూర్తి స్థాయిలో రైతు భరోసా డబ్బులను జమ చేసే కార్యక్రమం రైతుల సమక్షంలో నేడు ప్రారంభించడం జరుగుతుందని అన్నారు. 9 రోజుల వ్యవధిలో రైతుల ఖాతాలో డబ్బులు జమ అవుతాయని అన్నారు. రైతు కూలీలకు ప్రభుత్వం ఇందిరమ్మ ఆత్మీయ భరోసా క్రింద 12 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందిస్తున్నామని అన్నారు.వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ,ఒకటిన్నర సంవత్సర కాలంలో రైతు సంక్షేమానికి 70 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసిన ఏకైక ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ మాత్రమేనని అన్నారు. గతంలో మన్మోహన్ సింగ్, వైయస్సార్ హయాం లో దేశం మొత్తం మీద 70 వేల కోట్ల రుణమాఫీ చేస్తే, 10 నెలల కాలంలో 21 వేల కోట్ల రుణమాఫీ మన ప్రభుత్వం చేసిందని అన్నారు.గత ప్రభుత్వం పెండింగ్ పెట్టిన రైతు బంధు బకాయిలు 7625 కోట్ల రూపాయల రైతుల ఖాతాలో జమ చేశామని అన్నారు.దేశంలో అత్యధికంగా వరి పంట సాగు చేస్తుంది తెలంగాణ రైతు అని అన్నారు.దేశం మొత్తం తెలంగాణ రాష్ట్ర పాలన కావాలని నేడు కోరుకుంటుందని అన్నారు. ఉచిత విద్యుత్తు ,నీటి పారుదల ప్రాజెక్టు, రుణమాఫీ వంటి అనేక రైతు సంక్షేమ పథకాలకు కాంగ్రెస్ పార్టీ బ్రాండ్ అంబాసిడర్ అన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా వినూత్నంగా సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. కృష్ణ, గోదావరి నదులలో రైతులకు అన్యాయం జరిగిందంటే కారణం గత పాలకులదని మంత్రి విమర్శించారు.సీఎస్ కె. రామ కృష్ణా రావు మాట్లాడుతూ,దేశంలో ప్రగతి శీల రైతులు ఉన్న రాష్ట్రం తెలంగాణ, మన రైతులు సంపన్నులు కావాలనే ఉద్దేశంతో తెలంగాణ రైజింగ్ 2047 లో భాగంగా రైతుల ఆదాయం పెంచెందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. సాంకేతికతను వినియోగిస్తూ దాదాపు 6 లక్షల మంది రైతులు నేటి కార్యక్రమంలో పాల్గొంటున్నారని అన్నారు.

**జిల్లా నుండి ఎమ్మెల్యేలు, అడిషనల్ కలెక్టర్ల హాజరు**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖాముఖి కార్యక్రమానికి గన్నేరువరం మండలం మాదాపూర్ రైతు వేదిక నుండి మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, జిల్లా వ్యవసాయ అధికారిని భాగ్యలక్ష్మి, చొప్పదండి రైతు వేదిక నుండి చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం హాజరయ్యారు. మొగ్ధంపూర్ రైతు వేదిక నుండి అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్,ఆర్డీవో మహేశ్వర్ హాజరుకాగా దుర్శేడు రైతు వేదిక నుండి సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. కమాన్ పూర్ రైతు వేదిక నుండి మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, చామనపల్లి రైతు వేదిక నుండి గ్రంథాలయ చైర్మన్ సత్తు మల్లేశం హాజరయ్యారు.

## జెట్ స్పీడ్ గా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం

**ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో వేగం**

**నిరుపేదల సొంతింటి కల సాకారం**





కోనరావుపేట: జూన్.16(ప్రజా జ్యోతి) రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం వేగంగా ముందుకు సాగుతుంది మండల కేంద్రంలోని కొలనూరు గ్రామంలో 25 మంది లబ్ధిదారులకు మంజూరు కాగా ఇప్పటివరకు 18 మంది లబ్ధిదారులు ముగ్గు పోసి పనులు ప్రారంభించారు లబ్ధిదారులు బొడ్డు సంజీవ్ బొలగం కమలాకర్ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఈరోజు భూమి పూజ చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇందిరమ్మ ఇల్లు మంజూరైన ప్రతి ఒక్కరు సకలంలో ఇల్లు నిర్మించుకోవాలని తెలిపారు అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ప్రతి ఒక్క హామీని నెరవేస్తుందని తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అబ్దుల్ రషీద్ సీనియర్ నాయకులు వీరబోయిన తిరుపతి యాదవ్ ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు పాల్గొన్నారు

## సిమ్రిత రెడ్డిని అభినందించిన పోలీస్ కమీషనర్



కరీంనగర్ క్రైం,జూన్ 16,ప్రజాజ్యోతి: స్టేట్ లెవెల్ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్‌లో గోల్డ్ మెడల్ సాధించిన పటేల్ సిమ్రిత రెడ్డిని సోమవారం కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం అభినందించారు,ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం మాట్లాడుతూ సిమ్రిత రెడ్డి సాధించిన విజయం ఎంతో ప్రశంసనీయమని ఇది జిల్లాకు గర్వకారణమని అన్నారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు .అనంతరం సిమ్రిత రెడ్డి మాట్లాడుతూ తన తాత రిటైర్డ్ ఎస్సై పటేల్ మల్లారెడ్డి ప్రోద్బలంతోనే తాను బాక్సింగ్‌లో రాణిస్తున్నానని తెలిపారు

## స్పోర్ట్స్ స్కూల్ ఎంపికకి మండల స్థాయిలో క్రీడా పోటీలు

**జూన్18న సిరిసేడు పాఠశాలలో నిర్వహణ**



ఇల్లందకుంట,జూన్16( ప్రజాజ్యోతి ): ఇల్లందకుంట మండలంలోని వివిధ ప్రభుత్వ, ప్రైవేటు ప్రైమరీ పాఠశాలలో 3వ తరగతి పూర్తి అయి 4వ తరగతి చదువుతున్న విద్యార్థులు స్పోర్ట్స్ స్కూల్ (కరీంనగర్. ఆదిలాబాద్ . హైదరాబాద్ హాకింపేట )లో ప్రవేశం కొరకు వివిధ సామర్థ్య పోటీలను సిరిసేడు పాఠశాల ప్రాంగణంలో విద్యార్థుల కు జూన్ 18న వివిధ క్రీడా పోటీలు నిర్వహించబడునని మండల విద్యాధికారి రాములు ఒక ప్రకటనలో తెలిపారు.2016 సెప్టెంబర్1 నుండి 2017 ఆగస్టు31 లోపు జన్మించిన వారై ఉండాలని అన్నారు. పేరు నమోదు కోసం ఇల్లందకుంట లోని మండల విద్యాధికారి కార్యాలయంలో ఆన్లైన్లో పేరు నమోదు చేయించుకోని 18 జూన్ 2025 బుధవారం రోజున జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సిరిసేడు పాఠశాల క్రీడా ప్రాంగణంలో ఇట్టి సామర్థ్య పోటీలు విద్యార్థులకు నిర్వహించబడునని అన్నారు.. ఉదయం 9 గంటలకు రిపోర్ట్ చేయలని తెలిపారు. మరిన్ని వివరాలకు మండల ఎస్ జి ఎఫ్ సెక్రెటరీ బి.సత్యనారాయణ ని 9440458494 మొబైల్ కి సంప్రదించాలని తెలిపారు. మండల స్థాయిలో ఎంపికైన విద్యార్థులకు, జిల్లాస్థాయిలో క్రీడా పోటీలు నిర్వహిస్తారని, జిల్లా స్థాయిలో ఎంపికైన విద్యార్థులకు రాష్ట్రస్థాయిలో క్రీడా పోటీలు నిర్వహించిన అనంతరం క్రీడా పాఠశాలలో అడ్మిషన్ కి ఎంపిక చేస్తారని మండల విద్యాధికారి రాములు తెలిపారు.

# ఆరోగ్యంగా ఉన్న ప్రతీ ఒక్కరు రక్తదాతలుగా మారాలి

## -రక్తదాతలకు జ్ఞాపికలు అందించిన జిల్లా కలెక్టర్



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజాజ్యోతి) జూన్ 16:** ఆపదలో ఉన్నవారికి అత్యవసర చికిత్స నిమిత్తం అర్హత గల ప్రతీ ఒక్కరు రక్తందానం చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పిలుపునిచ్చారు. ప్రపంచ రక్తదాతల దినోత్సవాన్ని పురస్కరించుకొని అత్యధికసార్లు రక్తదానం చేసిన రక్తదాతలకు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో సోమవార జిల్లా కలెక్టరు కార్యాలయంలో జ్ఞాపికలు, ప్రశంసాపత్రాలు అందించి అభినందించారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ, సమయానికి రక్తం అందక చాలామంది ప్రాణాలు కోల్పోతున్నారని, అలాంటి సంఘటనలు జరగకుండా ఉండాలంటే ప్రతీ ఒక్కరు విధిగా మూడు నెలలకొకసారి రక్తదానం చేయవలసిన అవసరం ఉందని సూచించారు. ప్రపంచంలో ప్రాణాలకు మించిన విలువైన వస్తువు మరొకటిలేదని అలాంటి ప్రాణాలను కాపాడి పునర్జన్మను ప్రసాదించే అవకాశాన్ని అందిపుచ్చుకోవాలని అభిప్రాయపడ్డారు. అనంతరం రక్తదాతలను అభినందించారు. జ్ఞాపికలు అందుకున్న వారిలో సముద్రాల రాజ్ కుమార్, బెజ్జంకి నరేష్, నాగుల మల్లేషం, కొడపత్రి శివ, పెర్క శ్రీధర్ రావు, తాడిశెట్టి శ్రీకాంత్, ఈదునూరి శంకర్ , శ్రావణ్ గౌడ్, వెన్నం రవీందర్, కొండేటి రాజయ్య, కొయ్యడ శ్రీనివాస్, కదమంచి శివ, సాయి కిశోర్ గౌడ్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ కావేటి రాజగోపాల్, స్టేట్ ఎంసి మెంబర్ ఎరబాటి వెంకటేశ్వరరావు, కార్యదర్శి సాదుల వెంకటేశ్వర్లు, జిల్లా కమిటీ మెంబర్ పాంపటి శ్రీకాంత్, కంకటి శ్రీనివాస్, మీసాల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి ఆర్జీవన్ కార్మికుల సమస్యల పై సమీక్ష

**గోదావరిఖని , జూన్ 16 (ప్రజా జ్యోతి)** సింగరేణి లోని వివిధ గనులలో పనిచేస్తున్న కార్మికులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలపై సమీక్ష సమావేశం నిర్వహించారు.సోమవారం ఆర్జీవన్ జిఎం కార్యాలయంలో పర్సనల్ డిపార్ట్ మెంట్ కు సంబందించిన పలు విషయాల పై సంక్షేమాది కారులతో సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ఆర్జి1లోని గనులు డిపార్ట్ మెంట్స్ లలో పని చేస్తూ గైర్హాజర్ ఉద్యోగుల,సిఎంపిఎఫ్ నామినేషన్లు పెండిగ్,కారుణ్య నియామక ఉద్యోగాలు,టర్మినల్ బెనిఫిట్స్ చెల్లింపులపై తదితర అంశాలపై అన్ని గనుల సంక్షేమాదికారులతో పర్సనల్ మేనేజర్ ముప్పిడి రవీందర్ రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ఆర్జి1 ఏరియాలోని కార్మికులకు సంబందించిన పలు అంశాల పై చర్చించారు.పదవి విరమణ పొందిన ఉద్యోగుల టర్మినల్ బెన్ ఫిట్స్ చెల్లింపు,పెన్షన్ సంబంధిత సమస్యలు,ట్రాన్స్ ఫర్,విధులకు గైర్హాహజరు అవుతున్న కార్మికులకు సంబందించిన కౌన్సిలింగ్ వివరాలు హాజరు శాతం పెంచుటకు చేపట్టవలసిన



ప్రణాలికలు,సిఎంపిఎఫ్ నామినేషన్స్,కారుణ్య నియమకాల ం,క్వార్టర్ అలాట్ మెంట్,కోర్ట్ కేసుల వివరాలు,బదిలీలు,ఇతర పర్సనల్ డిపార్ట్ మెంట్ కు సంబందించిన,ఉద్యోగుల సంక్షేమ సదుపాయాలు,బెన్ ఫిట్స్ పై చర్చించారు.ఈ సమావేశంలో సీనియర్ పిఒ శ్రావణ్ కుమార్,హనుమంత రావు,సంక్షేమ అధికా రులు రవీంధర్,గణేశ్,నాగరాజు,సాయి,డిప్యూటి సూపరిండెంట్ పూట్ల దేవా చారి పాల్గొన్నారు.

# అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలి

## అదనపు కలెక్టర్ డి.వేణు



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి), జూన్ 16:** ప్రజల అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని అదనపు కలెక్టర్ డి.వేణు సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి.వేణు ప్రజల అర్జీలను స్వీకరించారు. ప్రజలు తమ సమస్యలు తెలుపుతూ ఇచ్చిన దరఖాస్తులను పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని అన్నారు. సుల్తానాబాద్ మండలం కొదురుపాక గ్రామానికి చెందిన సెట్టు సురేష్ పెద్దపల్లి జిల్లా పరిధిలో ఎన్ని కబేలాలు ( గేదేలు, ఆవులు, ఎద్దులు) కోయడానికి ఎన్ని షాపులకు అనుమతులు ఉన్నాయో వివరాలు తెలుప గలరని కోరుతూ దరఖాస్తు చేసుకోగా జిల్లా కలెక్టరేట్ సి విభాగం కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు.పెద్దపల్లి మండలం పెద్ద కాల్వల గ్రామానికి చెందిన బోంగు రాజమ్మ భర్త: మల్లయ్య తనకు బోదకాలు ఉన్నందున దివ్యాంగ పింఛన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పీడీ డీఆర్డీఓ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు.సుల్తానాబాద్ మండలం తోగ్రాయి గ్రామానికి చెందిన పాలకుర్తి లక్ష్మి గ్రామ శివారు సర్వే నెంబర్ 645 లో తమ కుటుంబానికి చెందిన భూములను తనకు తన కుమారునికి తెలియకుండా రెండవ కోడలు పాలకుర్తి రజిత తన పేరు మీద పహాణీలో పట్టాదారుగా నమోదు చేస్తుందని, చట్ట ప్రకారం చర్యలు తీసుకొని తమ భూమి తమకు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా ఆర్డీఓ పెద్దపల్లి కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రజావాణిలో జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం విద్య, వైద్యం కు ప్రాధాన్యత నివ్వాలి



**చొప్పదండి, జూన్ 16(ప్రజా జ్యోతి):** విద్య, వైద్యానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా ఎమ్మార్పీఎస్ యూత్ అధ్యక్షుడు దీకొండ కుమార్ స్వామి డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సర్జరీ చేసుకోవడాన్ని అభినందించారు. అదేవిధంగా అధికారులు, ప్రజాప్రతినిధులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు. దీనివల్ల ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ ఆసుపత్రులు మెరుగుపడతాయని అన్నారు. జిల్లా కలెక్టర్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స చేయించుకోవడం వల్ల ప్రజలకు స్ఫూర్తి కలుగుతుందని అన్నారు. ప్రజలకు విద్య ,వైద్యం అందుబాటులో ఉంటే ఆర్థికంగా బలపడతారని అన్నారు. జిల్లా కలెక్టర్ ను ఆదర్శంగా తీసుకొని ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు ప్రతివారం ప్రభుత్వ కార్యాలయాలను సందర్శించాలని కోరారు.

# రాష్ట్రస్థాయి బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపికైన ఐపీఎస్ విద్యార్థులు




**సుల్తానాబాద్, జూన్ 16 ( ప్రజా జ్యోతి)** నివారం గోదావరిఖనిలో పెద్దపల్లి జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన 15,17 సంవత్సరాల బాలుర షటిల్ బ్యాడ్మింటన్ పోటీలలో అత్యంత ప్రతిభ కనబరిచి గోల్డ్ మెడల్, సిల్వర్ మెడల్ అందుకున్న ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు టి ధనుష్, బి మణికంఠ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు వ్యాయామ ఉపాధ్యాయుడు సత్యం తెలియజేశారు. పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందించి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు క్రీడల్లో పాల్గొనడం వల్ల మానసికంగా శారీరకంగా ఆరోగ్యకరంగా దృఢంగా తయారవుతారని, రాష్ట్రస్థాయిలో రాణించి జాతీయ స్థాయికి ఎంపిక కావాలని, క్రీడలను ప్రోత్సహించడంలో ఐపీఎస్ పాఠశాల ముందుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు సత్యం, శివ, సతీష్ ,మమత పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి 50 కిలోల బియ్యం అందజేత

## కాంగ్రెస్ పార్టీ యూత్ మండల అధ్యక్షుడు సొనాయి టెంకం శివరామకృష్ణ



**కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి జూన్ 16** కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రానికి చెందిన ఆవు నూరి రమేష్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు మృతుడి కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ యూత్ మండల అధ్యక్షుడు సన్నాయి టెంకం శివరామకృష్ణ సోమవారం రోజున పరామర్శించి ఆర్థిక సహాయంగా 50 కిలోల బియ్యాన్ని అందజేశారు ఈయన వెంట ఇనుగాల రాములు, తాండ్ర కృష్ణ తాండ్ర రాకేష్ ఇనుగాల లోకేష్ 0 టెంకం ప్రేమ్ సాగర్ లక్ష్మణ్ ధారంగుల రాజ్ కుమార్ తాండ్ర ఆదినారాయణ తదితరులు ఉన్నారు

# సామూహిక అక్షరాభ్యాసం



**కొనరావుపేట: జూన్.16(ప్రజా జ్యోతి)**
మండలంలోని మలకపేట మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మొదటి తరగతి ప్రవేశం పొందిన విద్యార్థి విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులచే సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు అలాగే సరస్వతి దేవి చిత్రపటానికి పూలమాలలు వేసి విద్యార్థులచే అక్షరాభ్యాసం నిర్వహించరూ పలుకలు బలపాలతోపాటు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు గీతా భారతి శ్యామ్ గుండమనేని మహేందర్ రావు సౌజన్య విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు

# ఐజేయు వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ జిల్లా ఉపాధ్యక్షుడిగా బా లే శివప్రసాద్ ఎంపిక

**సన్మానించిన మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్**



**కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి జూన్ 16**
కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని గంగారం గ్రామపంచాయతీ పరిధిలోని ఉషన్న పల్లె గ్రామానికి చెందిన బాలే శివప్రసాద్ సూర్య దినపత్రిక విలేకరిగా పనిచేస్తున్నాడు ఈయన ఇటీవల పెద్దపల్లి జిల్లా కేంద్రంలో జరిగిన ఐజేయు జర్నలిస్టు యూనియన్ ఎన్నికల్లో జిల్లా ఉపాధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు ఈయనను మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ శాలువా పూ లమాలలతో ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# 18 న ఆర్టిజన్స్ బహిరంగ సభ విజయవంతం చేయాలి

**పెద్దపల్లి జిల్లా జేఏసీ కో చైర్మన్ విశ్వనాథ్.**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), జూన్ 16:**



విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న ఆర్టిజన్ కార్మికుల కన్వర్షన్ సమస్య సాధన కొరకు ఈనెల 18న జరుగనున్న చలో హైదరాబాద్ బహిరంగ సభకు పెద్దపల్లి జిల్లాలోని ఆర్టిజన్ కార్మికులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని టివిఎసి జెఎసి పెద్దపల్లి జిల్లా కో చైర్మన్ దుర్గం విశ్వనాథ్ పిలుపునిచ్చారు. సోమవారం విలేకరులతో మాట్లాడుతూ విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న ఆర్టిజన్ కార్మికులను విద్యార్హతలు బట్టి కన్వర్షన్ చేయాలని జేఏసీ ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహిస్తున్నా ప్రభుత్వం, యాజమాన్యం పట్టించుకోకపోవడం వల్ల ఆర్టిజన్ కార్మికులు కుటుంబసభ్యులతో కలిసి బహిరంగ సభనిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యుత్తు సంస్థలో పనిచేస్తున్న 20వేల మంది ఆర్టిజన్ కార్మికులు కుటుంబాలతో తరలిరావాలని కోరారు.

# అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**డిసెంబర్ నాటికి 5 తహసిల్దార్ కార్యాలయ భవన నిర్మాణ పనులు పూర్తి చేయాలి**

**పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ పై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి), జూన్-16:-**
పంచాయతీరాజ్ శాఖ పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. సోమవారం పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ పై సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, గ్రామీణ పంచాయతీ రాజ్ విభాగానికి సంబంధించి పురోగతి ఉన్న పనులు త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని అన్నారు. జిల్లాలోని హెల్త్ సెంటర్స్ మరమ్మత్తు పనులు, సబ్ సెంటర్ భవనాలు, పాఠశాలల మరమ్మత్తు, కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులు, రెసిడెన్షియల్ పాఠశాలల ,హస్టల్స్ మరమ్మత్తు పనులకు నిధులు మంజూరు చేయడం జరిగిందని, అందుబాటులో ఉన్న నిధులను వినియోగించుకుంటూ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో చేపట్టిన 5 తహసిల్దార్ భవన నిర్మాణ పనులను డిసెంబర్ నాటికి పూర్తి చేయాలని, ఆ దిశగా పనులు జరిగేలా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని, క్షేత్రస్థాయిలో వచ్చే చిన్న చిన్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ఉండాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో ఈఈ పంచాయతీరాజ్ గిరీష్ బాబు, సిపిఓ రవీందర్, ఏవో శ్రీనివాస్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గుర్తింపులేని బడికి నోటీసులు అంటించిన విద్యాశాఖ అధికారులు

**-ముచ్చెమటలు పట్టించిన ఏబివిపి నాయకులు..- విద్యార్థులతో ఆటలాడితే వదిలిపెట్టబోమని హెచ్చరిక..**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి), జూన్15:**
గతకొద్ది రోజులుగా జిల్లాలో చర్చనీయాంశంగా మారిన లక్ష్య, ఐడియల్ పాఠశాల వివాదానికి విద్యాశాఖ అధికారులు తాత్కాలికంగా ముగింపు పలికారు. అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ విద్యార్థి (ఏబివిపి) నాయకులు పట్టువదలని విక్రమార్కుల్లా అనుమతిలేని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని చేసిన పోరాటంతో దిగివచ్చిన విద్యాశాఖ అధికారులు సోమవారం పాఠశాలకు నోటీసులు అంటించారు. ఈ సందర్భంగా ఏబివిపి విభాగ్ కన్వీనర్ కోడి అజయ్ మాట్లాడుతూ, లక్ష్య పాఠశాలకు అనుమతి లేకపోవడంతో సంస్థ యాజమాన్యం స్థానికంగా ఐడియల్ పేరుగల పాఠశాలతో ఒప్పందం కుదుర్చుకుందన్నారు. అయితే ఐడియల్ పాఠశాల ప్రాంగణం మార్పు కాకముందే అడ్మిషన్లు తీసుకోవడం వివాదానికి దారితీసిందని అజయ్ తెలిపారు. పాఠశాలకు అనుమతులు లేకపోవడంతో విద్యాశాఖ అధికారులకు ఫిర్యాదు చేశామన్నారు. అయితే అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఐడియల్ పేరుతో వెలిసిన పాఠశాల యాజమాన్యం విద్యార్థుల నుండి అడ్మిషన్లు స్వీకరించిందన్నారు. దీంతో విద్యాశాఖ అధికారులకు సమాచారమివ్వగా సిబ్బంది వచ్చి పాఠశాలకు నోటీసులు అంటించినారని తెలిపారు. ఇదిలా ఉండగా నోటీసులు




అంటించిన సిద్యాశాఖ సిబ్బందిని విలేకరులు వివరణ కోరగా మాట్లాడకుండా వెళ్ళిపోయారు. పాఠశాలకు సీజ్ వేయకుండా కేవలం నోటీసులు అంటించడం పట్ల విద్యార్థి సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడితే చూస్తూ ఊరుకోబోమని అజయ్ హెచ్చరించారు. ఆయన వెంట విభాగ్ హాస్టల్స్ కన్వీనర్ రాసూరి ప్రవీణ్, జిల్లా కన్వీనర్ బండి రాజశేఖర్, నాయకులు ఎద్దిరాజు అజయ్, ఆకుల వంశీ, పూసాల మోహన్, అరవింద్, తదితర్లు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షపాతి: ఎమ్మెల్యే సత్యం



**చొప్పదండి, జూన్ 16 ( ప్రజా జ్యోతి):**
చొప్పదండి నియోజకవర్గ కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ హైదారాబాద్ కేంద్రంగా రాష్ట్రంలోని 1600 రైతు వేదికలలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి రైతాంగానికి వానకాలం సీజన్ సంబంధించి రైతు భరోసా నిధులను వారి ఖాతాల్లో జమచేసే కార్యక్రమం ప్రారంభించిన సందర్భంలో మరొక్కమారు కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షపాతి అని మరొక్కమారు నిరూపణ అయిందన్నారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలో రైతును రాజు చేసే ప్రయత్నంలో భాగంగా అన్నిరకాలుగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు, ప్రజా ప్రతినిధులు, రైతులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ పిటిసిలో పోలీస్ ట్రైనింగ్ ప్రారంభం



**కరీంనగర్ క్రైం,జూన్ 16,ప్రజాజ్యోతి:**
కరీంనగర్ పిటిసిలో 91మంది కానిస్టేబుళ్లకు 9 నెలల బేసిక్ ఇండక్షన్ ట్రైనింగ్ ను సోమవారం కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం ప్రారంభించారు,ఈ కార్యక్రమానికి విచ్చేసిన పోలీస్ కమీషనర్‌కు పీటీసీ అధికారులు ఘన స్వాగతం పలికారు.అనంతరం గౌరవ వందనం స్వీకరించిన పోలీస్ కమీషనర్, పీటీసీ ఆవరణలో మొక్కను నాటారు.ఎస్పీటీ పీసీలతో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ దేశంలోనే తెలంగాణ పోలీసులు మొదటి స్థానంలో నిలిచారని గుర్తుచేశారు.పోలీస్ శాఖలో ఎంపికవడం అదృష్టమన్నారు.పోలీసు అనేది కేవలం ఉద్యోగం మాత్రమే కాదని, సమాజానికి సేవ చేసేందుకు లభించిన మంచి అవకాశమని అన్నారు. 9 నెలల పాటు అందించే ఈ శిక్షణను ఎంతో క్రమశిక్షణతో నేర్చుకోవాలని ఆయన సూచించారు. శిక్షణలో నేర్చుకునే అంశాలే రేపు సర్వీసులో ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు.ఈ శిక్షణలో రెండు సెమిస్టర్లుగా చట్టాలపై అవగాహనతో పాటు ఆయుధాలపై పట్టు సాధించేలా శిక్షణ అందిస్తారని వివరించారు. ముఖ్యంగా పోలీసులు వినియోగిస్తున్న సాంకేతిక పరిజ్ఞానం వినియోగం,సైబర్ నేరాలను అరికట్టేందుకు తీసుకునే చర్యలపై కూడా శిక్షణ అందిస్తారని వాటిని సమర్థవంతంగా అందిపుచ్చుకోవాలని పోలీస్ కమీషనర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో పోలీస్ ట్రైనింగ్ కళాశాల ప్రిన్సిపాల్ అడిషనల్ ఎస్పీ శ్రీ ఎం. పిచ్చయ్య,వైస్ ప్రిన్సిపాల్ బి. మోహన్ (డీఎస్పీ), డీఎస్పీలు మల్లికార్జున్,మహేష్ బాబు,శ్రీనివాస్, విజయపాల్ రెడ్డి,గంగాధర్,శివరామయ్య తదితర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**దేశానికే ఆదర్శంగా రెండు లక్షల రుణమాఫీ - వ్యవసాయాన్ని పండగల చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి**

**చిగురుమామిడి జూన్ 16 (ప్రజా జ్యోతి)**
రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమని,దేశంలో ఎక్కడా లేని విధంగా రైతులకు ఇచ్చిన హామీ ప్రకారం 2లక్షల రూపాయల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాన్నిదని కాంగ్రెస్ నాయకులు సంతోషం వ్యక్తం చేశారు.సోమవారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి ఇందుర్తి రైతు వేదికలో జరిగిన రైతు నేస్తం కార్యక్రమంలో చిగురుమామిడి ఎంపీడీవో బాసం మధుసూదన్,ఎంపీఓ బండ రాజశేఖర్ రెడ్డితోపాటు రైతులు, కాంగ్రెస్ నాయకులు సీఎం రేవంత్ రెడ్డి సందేశాన్ని కాంగ్రెస్ నాయకులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తిలకించారు.అనంతరం కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ రైతు నేస్తం కార్యక్రమం సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి,మంత్రులు మరోసారి రైతు భరోసా నిధులు రైతుల అకౌంట్లో జమ చేయడం పట్ల రాష్ట్రవ్యాప్తంగా రైతన్నలు సంబరాలు నెలకొన్నాయని చెప్పారు.రాష్ట్రవ్యాప్తంగా రైతన్నలు కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎంతో సంతోషంగా ఉన్నారని వారు గుర్తు చేశారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రభుత్వ సంక్షేమ పథకాలను గడపగడపకు తీసుకువెళ్లి అన్ని గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగరవేస్తామని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఈవోలు సతీష్,ప్రణయ్,ఇందుర్తి



పంచాయతీ కార్యదర్శి సుమంత్, కాంగ్రెస్ నాయకులు చింతపూల నరేందర్ పటేల్,పూదరి వేణుగోపాల్,వంటకాల సంపత్ రెడ్డి,ఏంద్ర అనిల్,గడ్డం శ్రీనివాస్ రెడ్డి,మాజీ సర్పంచ్ పుల్లూరి రాజు,మాజీ ఎంపిటిసి రవీందర్ రెడ్డి,చింతపూల నాగయ్య,చిట్యాల బాల్ రెడ్డి, కూన వెంకటేష్,పచ్చిమట్ల జగన్,అందె సురేష్,మహమ్మద్ బాబు మియా,కాత తిరుపతి,చింతపూల సాయన్న,గజ్జేల రాములు,కంది శ్రీనివాస్ రెడ్డి,చెప్యాల సంతోష్,ఇందుర్తి,రామంచ, ముల్కనూర్, ఓగులాపూర్, గాగిరెడ్డిపల్లే ,గ్రామల రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రైతు నేస్తం కార్యక్రమంలో పాల్గొన్న పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు



**సుల్తానాబాద్ జూన్ 16 (ప్రజా జ్యోతి)**
రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రైతు నేస్తం కార్యక్రమ నేపథ్యంలో 1031 రైతు వేదికల వీడియో కాన్ఫరెన్స్ అనుసంధాన కార్యక్రమంలో భాగంగా సుల్తానాబాద్ మండలం, కనుకుల గ్రామంలో రైతు వేదిక లో ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమంలో పాల్గొని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సందేశాన్ని రైతులతో కలిసి విన్న పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారులు,ఆదిరెడ్డి , తాసిల్దార్ బషీరుద్దీన్ సుల్తానాబాద్ మార్కెట్ చైర్మన్ మినిపల ప్రకాష్ రావు, చిలుక సతీష్,దనాయక్ దామోదర్ రావు, మీసా సత్యనారాయణ, రాంరెడ్డి, సంపత్, అంజయ్య, సాయి, శ్రీనివాస్, మొగిలి, రాజేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు..

## వ్యాపార విస్తరణ ప్రాజెక్టుల్లో

# మరింత వేగం పెంచాలి

**జాప్యం చేస్తే ఉపేక్షించేది లేదు**

**సింగరేణి చైర్మన్ అండ్ - మేనేజింగ్ డైరెక్టర్ బలరాం**




**గోదావరిఖని , జూన్ 16 (ప్రజా జ్యోతి)**
వ్యాపార విస్తరణ ప్రాజెక్టుల్లో మరింత వేగం పెంచాలని సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాం ఆదేశించారు.సోలార్,పవన,జియో థర్మల్ విద్యుత్తు,బొగ్గు నుంచి కెమికల్స్ పై ప్రత్యేక సమీక్షపనులు మందకొడిగా సాగితే ఉపేక్షించేది లేదని అన్ని విభాగాల అధిపతులను హెచ్చరించారు.28 రకాల విస్తరణ ప్రతిపాదనలపై సుదీర్ఘంగా సమీక్షించారు.హైదరాబాద్ సింగరేణి భవన్ నుంచి సోమవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.సింగరే వ్యాపార విస్తరణ చర్యల్లో భాగంగా చేపట్టిన సోలార్ విద్యుత్,పవన విద్యుత్,బ్యాటరీ స్టోరేజ్,జియో థర్మల్ విద్యుత్,గ్రీన్ హైడ్రోజన్ ప్లాంట్,కీలక ఖనిజాల ఉత్పత్తి,జాయింట్ వెంచర్ల ఏర్పాటు,కార్బన్ డయాక్సైడ్ నుండి మిథనాల్ తయారీ,సర్ఫేస్ కోల్ గ్యాసిఫికేషన్,భూగర్భ గనుల్లో కోల్ గ్యాసిఫికేషన్ తదితర 28 రకాల ప్రాజెక్టులు,వాటి పనులపై ఆయన సంబంధిత అధికారులతో సుదీర్ఘంగా చర్చించారు.కొన్ని ప్రాజెక్టులపై ఇప్పటికే ప్రాథమిక అవగాహనకు రావడం,కొన్ని పనుల పట్ల ఒప్పందాలు కుదుర్చుకోవడం జరిగిందని ,మరికొన్ని పనులపై ఏజెన్సీల ద్వారా అధ్యయనం జరుగుతుందని, సింగరేణి సంస్థకు ఈ వ్యాపార విస్తరణ చర్యలు ఎంతో అవసరమని,ఈ పనులను మరింత వేగవంతంగా నిర్వహించాలని కోరారు.వివిధ విభాగాల వారు తమకు కేటాయించిన పనులపై వివరించగా ఆయన పనులలో జరుగుతున్న జాప్యంపై అసహనం వ్యక్తం చేశారు.మరో 10 రోజులకల్లా ప్రతీ పనిలో ప్రగతి కనిపించాలని సూచించారు.ఇకపై ప్రతీ వారం బొగ్గు ఉత్పత్తిపైనే కాకుండా ప్రత్యేకంగా వ్యాపార విస్తరణ ప్రాజెక్టులపై సమీక్ష ఉంటుందని స్పష్టంచేశారు.సింగరేణి యాజమాన్యం,రాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వాలు కూడా సింగరేణి వ్యాపార విస్తరణ చర్యల పట్ల సానుకూల ధోరణితో ఉన్నాయని,ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ వ్యాపార విస్తరణ చర్యలు త్వరగా అమలులోకి తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు.కేంద్ర ప్రభుత్వ ఆదేశం మేరకు కార్యాలయాలు,క్వార్టర్ల పై చేపట్టాల్సిన రూఫ్ టాప్ సోలార్ పవర్,కోల్ వాషరీల ఏర్పాటు,హైడ్రాలిక్ కన్వేయర్ల ఏర్పాటు వంటి విషయాలపై చర్చించారు.సమావేశంలో డైరెక్టర్ ఈ అండ్ ఎం డి.సత్యనారాయణ రావు,డైరెక్టర్ ఆపరేషన్స్ ఎల్.వి.సూర్యనారాయణ, డైరెక్టర్ (ప్రాజెక్ట్స్) అండ్ ప్లానింగ్ కె.వెంకటేశ్వర్లు,డైరెక్టర్ పర్సనల్ గౌతమ్ పొట్రు,ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోల్ మూమెంట్ ఎస్.డి.ఎం సుభాని,జీఎం సి.పి.పి ఎ.మనోహర్,జీఎం మార్కెటింగ్ ఎన్.వి.రాజశేఖర్ రావు, సింగరేణి థర్మల్ పవర్,సోలార్ పవర్,రీసెర్చ్ అండ్ డెవలప్ మెంట్,సింగరేణి సివిల్,బిజినెస్ డెవలప్ మెంట్,తదితర 20 శాఖల జనరల్ మేనేజర్లు కూడా పాల్గొన్నారు.

# రైతు వేదికలో రైతు నేస్తం కార్యక్రమం

**కొనరావుపేట: జూన్.16( ప్రజా జ్యోతి)**



వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులకు ఆధునిక సాంకేతిక విధానాలపై అనుసంధాన ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని చేపట్టారు మండల కేంద్రంలోని నిజామాబాద్ బావుసాయిపేట రైతు వేదికలో దృశ్య శ్రావణ మాధ్యమం ద్వారా సందేశం ఇవ్వడం జరిగింది ఇందులో సీఎం రేవంత్ రెడ్డి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రైతులతో మాట్లాడి సందేశాన్ని ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య మండల వ్యవసాయ అధికారి ఏఈవోలు పద్మ హేమాజీ రమేష్ సహజ స్రవంతి శ్వేత రైతులు పాల్గొన్నారు